క్లుప్తంగా

క్యాంపస్ డ్రైవ్‌లో 25 మంది ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్, సిబ్బంది

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్లలోని శ్రీవేంకటేశ్వర గ్రూప్ ఆఫ్ కళాశాలల్లో మిస్తుబా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, అమెటికో బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు గురువారం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించాయి. ట్రిపుల్‌ఈ, ఈసీఈ, మెకానికల్ ఇంజినీరింగ్ బ్రాంచ్‌లు, డిగ్రీ కోర్సులకు చెందిన 79 మంది విద్యార్థులు హాజరయ్యారు. రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్స్, వ్యక్తిగత ఇంటర్వ్యూల అనంతరం 25 మంది ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌సీవీ రమణమూర్తి నాయుడు తెలిపారు.

ఆదర్శ రైతులకు సత్కారం



ఆదర్శరైతు ధర్మరాజ్‌ను సత్కరిస్తున్న మేనేజర్

జి.సిగడాం: మొక్కజొన్న సాగులో ఎకరాకు 48 క్వింటాళ్ల దిగుబడులు సాధించిన ఆదర్శ రైతులకు నూజివీడు సీడ్స్ ఏరియా మేనేజర్ డి.ఉమామహేశ్వరరావు గురువారం సత్కరించారు. పాలఖండ్యాం గ్రామానికి చెందిన ధారబోయిన వెంకట అప్పారావు, ధారబోయిన ధర్మరాజ్, పలిశెట్టి రమేష్, జగన్నాథం, పెద్ది నారాయణ, శీర్రా అప్పారావు లతోపాటు మరో 10 మంది రైతులను సన్మానించారు.

పేద కుటుంబానికి సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న దాతలు

జి.సిగడాం: మండలంలోని వాండ్రంగి గ్రామానికి చెందిన కిర్లంపూడి గోపాలం అనారోగ్యంతో బాధపడుతున్నారు. పేద కుటుంబం కావడంతో జీవనాధారం కష్టమవుతోంది. విషయం తెలుసుకున్న జి.సిగడాం–పొందూరు మండలాల విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు గురువారం కంచికామాక్షి విశ్వబ్రహ్మణ సేవా సంఘం సంజీవి నిధి ద్వారా జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం చైర్మన్ సింహాద్రి ధనుంజయాచారి సమక్షంలో ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో కొండపల్లి సూర్యనారాయణ, మండూరు కోటేశ్వరరావు, తరిణి అప్పలరాజు, గిరిజాల భాస్కరరావు, అరసవిల్లి వెంకటరావు, కొండపల్లి మధు, తరిణి ఉమామహేశ్వరరావు, బొడ్డూరు హరి, బొడ్డూరు సత్తిరాజు, కాకినాడ సత్తిబాబు, తరిణి సురేష్, సింహాద్రి చంటిబాబు పాల్గొన్నారు.

బొందిలీపురంలో అన్నదానం



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని బొందిలీపురం దర్బార్ షిరిడీసాయి మందిరంలో గురువారం అన్నదానం నిర్వహించారు. ముందుగా బాబాకు ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు సంతోష్ బ్రహ్మ, సురేష్ బ్రహ్మల ఆధ్వర్యంలో స్వామివారికి మూడు హారతులు, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా రామలీలా నవరాత్రి ఉత్సవాలు



పూజలు చేస్తున్న భక్తులు

జి సిగడాం: స్థానిక పట్టుశాలి వీధిలో రామా సేవా సంఘం, యూత్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీరామలీలా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ నెల 26 వరకు జరిగే ఉత్సవాలలో భాగంగా గురువారం శ్రీరాముడికి ప్రత్యేక పూజలు చేశారు.

22న శనీశ్వర విగ్రహ ప్రతిష్ట

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని చిన బొందిలీపురం వద్ద బాయమ్మతోటలో ఉన్న సంజీవరాయస్వామి ఆలయంలో ఈ నెల 22న శనీశ్వర విగ్రహ ప్రతిష్ఠ జరుగుతుందని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా, గురువారం విశ్వజయం భక్త బృందం సౌజన్యంతో సంజీవరాయునికి వెండి కిరీటాన్ని కాశిని వెంకటేశ్వరరావు, రమణమ్మ దంపతులు అలంకరించారు. కార్యక్రమంలో అర్చకుడు ఈదర వెంకట ప్రశాంత్ శర్మ, పూర్ణచంద్రదాస్, రెడ్డి రవికుమార్, గాయత్రి, జగదీశ్వరి, శేషగిరి, బి.రమణమూర్తి, వాసుదేవరావు, రేణు కారాణి, కృష్ణవేణి, కె.శ్రీనివాసరావు, కిల్లాన గౌరునాయుడు, త్రినాథరావు పాల్గొన్నారు.

ప్రజల జీవన ప్రమాణాల్లో
మార్పు తెచ్చాం



శ్రీకాకుళం రూరల్: ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు



ప్రచారంలో మంత్రి ధర్మానకు హారతులిస్తున్న మహిళ

- వలంటీర్లకు రూ.10 వేతనం ఇస్తామని చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదం
- ఎన్నికల ప్రచారంలో మంత్రి ధర్మాన

ప్రచార పర్వం

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): పేద ప్రజల జీవన ప్రమాణాలు పెంచి వారి ఆర్థిక స్థితిగతుల్లో గణనీయమైన మార్పులు తీసుకొచ్చిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుందని రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు తెలిపారు. నగరంలోని 36వ డివిజన్ ఇన్‌చార్జి నక్క రామరాజు ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డు కాలనీ, దండివీధి, సంతోషిమాత కోవెల తదితర ప్రాంతాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వైఎస్సార్ సీపీ పథకాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. మహిళలు ధర్మానకు హారతులు పట్టి నీరాజనాలు పలికారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా అర్హత ఒక్కటే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందజేశామని ధర్మాన గుర్తు చేశారు. వలంటీర్ల ద్వారా పింఛన్ పంపిణీ చేయనివ్వకుండా అడ్డుకున్న చంద్రబాబు ఇప్పుడు వలంటీర్లకు రూ.10 వేలు వేతనం ఇస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మీ ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీగా పేరాడ తిలక్‌ను, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కళింగవైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి, సాధు వైకుంఠరావు, శిమ్మ రాజశేఖర్, పొన్నాడ రుషి, అంధవరపు ప్రసాద్, నాయకులు చౌదరి సతీష్, బిర్లంగి రామ్మోహన్, బుర్రా వెంకటరావు, పీవీఎస్ ప్రకాష్, గుంట జ్యోతి, మహేంద్ర, అప్పన్న, అర్జి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్/గార: మన అజెండా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడమేనని పార్టీ యువ నాయకుడు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు స్పష్టం చేశారు. గురువారం శ్రీకాకుళం రూరల్ మండలం పొన్నాం పంచాయతీలోని బమ్మిడివానిపేట, గొల్లపేట, నవనంబాడు తదితర గ్రామాలకు చెందిన ఉపాధి హామీ వేతనదారులతో మమేకమయ్యారు. సంక్షేమ పథకాల లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి శ్రీకాకుళం అభ్యర్థి ధర్మాన ప్రసాదరావును గెలిపించుకోవాలన్నారు. టీడీపీ నాయకుల మాయమాటలు నమ్మవద్దని హితవుపలికారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రుప్ప దివ్య, మూకళ్ల తాతబాబు, అల్లు లక్ష్మీనారాయణ, చిట్టి రవికుమార్, రామకృష్ణ, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం శ్రీకూర్మం మేజర్ పంచాయతీ దువ్వుపేటలో ఉపాధి వేతనదారులతో మాట్లాడారు. ఫ్యాన్‌గుర్తుపై ఓటు వేసి ధర్మానను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ గొండు రఘురామ్, పార్టీ నాయకులు ముంజేటి కృష్ణమూర్తి, బరాటం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్: ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ధర్మాన ప్రసాదరావును మళ్లీ గెలిపించాలని ఆయన సతీమణి ధర్మాన గజలక్ష్మి కోరారు. తండేవలసలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 99 శాతం హామీలు అమలు చేసిన జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా పట్టం కడదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రుప్ప దివ్య, ఎంపీపీ అంబటి నిర్మల, పార్టీ నాయకులు చల్లా రవికుమార్, అంబటి శ్రీనివాసరావు, అల్లు లక్ష్మీనారాయణ, గొండు కృష్ణ, రుప్ప అప్పలసూరి, చిట్టి రవికుమార్, గేదెల శంగల్వరావు, పొన్నాన కూర్మారావు, బాణ సంజీవరావు, ఎచ్చెర్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

గార: ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన ప్రసాదరావు, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌లను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని శ్రీకాకుళం నియోజకవర్గ ఎస్సీసెల్ నాయకులు కోరారు. గురువారం వమవరల్లి ఎస్సీ కాలనీలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పొన్నాడ రుషి, నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ పాలనలో ఎస్సీలతో పాటు అన్ని వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. కార్యక్రమంలో మురక సూర్యనారాయణ, లోపింటి చిట్టిబాబు, సూర్యారావు, త్రినాథ్, కొమ్ము గురువులు, అప్పారావు, శ్రీరాములు, దాలయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం రూరల్:తండేవలసలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ధర్మాన గజలక్ష్మి



గార: వమరవల్లి ఎస్సీకాలనీలో కరపత్రాలు అందజేస్తున్న ఎస్సీ సెల్ నాయకులు

పేదలు బాగుపడితే..
రాష్ట్రం నాశనమైనట్టా?



మాట్లాడుతున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు



హాజరైన ప్రజలు

- చంద్రబాబు ఆలోచనలు దుర్మార్గం
- టీడీపీ తీరుపై మంత్రి ధర్మాన ప్రసాదరావు ధ్వజం

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): పదిహేనేళ్ల అధికారంలో ఉన్న చంద్రబాబు ఒక్క నిరుపేదను కూడా బాగుచేయాలన్న ఆలోచన చేయలేదని, ఈసారి అధికారమిస్తే అభివృద్ధి చేస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. పేదలు బాగుపడటమంటే చంద్రబాబు దృష్టిలో రాష్ట్రం సర్వనాశనమైపోవడమేనని ధ్వజమెత్తాన్నారు. శ్రీకాకుళం నగరంలోని 34వ డివిజన్‌లో సీనియర్ టీడీపీ మాజీ కౌన్సిలర్ పొందూరు వెంకటరమణ గురువారం వైఎస్సార్‌సీపీలో చేరారు. మంత్రి ధర్మాన పార్టీ కండువా వేసి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ధర్మాన మాట్లాడుతూ సీనియర్లు చేరడమంటే పార్టీకి మరింత బలం చేకూర్చడమేనన్నారు. సీఎం జగన్ అధికారంలోకి వచ్చాక నిరుపేదల కష్టాలు తీర్చేందుకు అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని, దీంతో పేదల జీవనప్రమాణాలు పెరిగాయని చెప్పారు. 2.50 లక్షల సచివాలయ ఉద్యోగాలు, వైద్యశాఖలో 58 వేలు ఉద్యోగాలు కల్పించామన్నారు. 2014 ఎన్నికల్లో బాబు వస్తే జాబు అని, నిరుద్యోగ భృతి అని యువతను మోసం చేశారన్నారు. మరోసారి అవకాశం ఇస్తే ఉద్యోగాల విప్లవం సృష్టిస్తానని అబద్ధాలు చెబుతున్న బాబును నమ్మే స్థితిలో ఎవరూ లేరన్నారు. విద్యావంతులంతా ఆలోచన చేయాలని కోరారు. కేంద్ర సంస్థల సూచీల ప్రకారం జీఎస్‌డీపీలో 25 నుంచి 9వ స్థానంలోకి, తలసరి ఆదాయంలో 17 నుంచి 7వ స్థానంలోకి వచ్చామని గుర్తు చేశారు. అధికారంలోకి వస్తే వలంటీర్లను ఉంచుతామని, కరెంటు ధరలు పెంచమని చెబుతున్నారే తప్ప విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని చెప్పడం లేదన్నారు. విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చి పేదలకు ధనవంతులతో సమానంగా అవకాశాలు కల్పించామన్నారు. జన్మభూమి కమిటీలు ఉంటాయని లోకేష్, వలంటీర్లను ఉంచుతామని చంద్రబాబు ప్రజలకు అయోమయానికి గురి చేస్తున్నారని చెప్పారు. సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించి ప్రజల మనసుల్ని గెలుచుకోవాలే తప్ప డబ్బులతో కొనలేరన్నారు. విశాఖ రాజధానిపై టీడీపీ నేతల వైఖరిని స్పష్టం చేయాలన్నారు. టీడీపీ నేతలకు చెప్పడానికి ఏమీ లేక ధరలు పెరిగిపోయాయనే దుష్ప్రచారం చేస్తున్నారని, దేశమంతా ధరలు పెరిగాయి తప్ప ఒక్క ఏపీలో పెరిగిపోలేదని గుర్తుంచుకోవాలన్నారు. అచ్చెన్న, రామ్మోహన్, కూన రవికుమార్‌లు గెలిపిస్తే అభివృద్ధి చేస్తామని చెబుతున్నారని, అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారని ప్రశ్నించారు. కూటమిని నమ్మేస్థితిలో జనం లేరని, వైఎస్సార్‌సీపీయే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు, అంధవరపు సూరిబాబు, గొండు కృష్ణ, ఎం.వి.పద్మావతి, ఎం.వి.స్వరూప్, శిమ్మ రాజశేఖర్, పొన్నాడ రుషి, కోణార్క్ శ్రీను, గొండు రఘు, సాధు వైకుంఠరావు, ఎన్ని ధనుంజయరావు, అంధవరపు సంతోష్, ప్రసాద్, వై.గాయత్రి, చౌదరి సతీష్, రుప్ప శేషగిరి, మండవల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి



ఎచ్చెర్ల: లావేరులో ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



జి.సిగడాం: వెలగాడలో ప్రచారం నిర్వహిస్తున్న గొర్లె పరిమళ

ఎచ్చెర్ల: ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో వైఎస్సార్ సీపీని గెలిపించాలని గొర్లె కిరణ్‌కుమార్ కోరారు. గురువారం మండల కేంద్రం లావేరులో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటా వెళ్లి తనను గెలిపించాలని విన్నవించారు. మార్గమధ్యలో ఉపాధి వేతనదారులతో మాట్లాడి సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతంనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు దన్నాన రాజీనాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు బూరాడ చిన్నారావు, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి లంకలపల్లి గోపి, వైస్ ఎంపీపీలు లుకలాపు శ్రీను, అలుపన రమణమ్మ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మరో అవకాశమివ్వండి

జి.సిగడాం: పేదల కష్టాలు తెలిసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేస్తే సంక్షేమ పథకాలను మీ ఇంటి వద్దకే చేరుతాయని ఎమ్మెల్యే కిరణ్ సతీమణి గొర్లె పరిమళ కోరారు. గురువారం జి.సిగడాం మండలం దేవరవలస, వెలగాడ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌ను అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మీసాల సత్యవతి, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ కాయల రమణ, ఎంపీటీసీలు తిరుమరెడ్డి విజయలక్ష్మి, పట్నాన శాంతి, బొల్లా లక్ష్మీభవాని, గొలుసుపూడి నారాయణరావు, భూపతి సురేష్, తిరుమరెడ్డి గౌరీశంకరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రచార రథం ప్రారంభం



ప్రచార రథాన్ని ప్రారంభించిన మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార రథాన్ని పెదపాడులోని క్యాంపు కార్యాలయంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు గురువారం ప్రారంభించారు. ఎన్నికల ప్రచారాల నేపథ్యంలో నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో ఈ వాహనాలు తిరగనున్నాయి. కార్యక్రమంలో పార్టీ నాయకులు అల్లు లక్ష్మీనారాయణ, చిట్టి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఎన్నికల కోడ్ అమలు



మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

జి.సిగడాం: గ్రామాల్లో ఎన్నికల నియామవళి అమలుపై ప్రత్యేక నిఘా వేయాలని రిటర్నింగ్ అధికారి ఆర్.ఉమామహేశ్వరరావు సూచించారు. గురువారం జి.సిగడాంలోని కార్యాలయంలో బీఎల్‌ఓలు, సెక్టార్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. గ్రామస్థాయి సమాచారాన్ని ఎప్పటికప్పుడు కార్యాలయానికి అందించాలన్నారు.

అగ్నిప్రమాదాలపై అప్రమత్తత



పైడిభీమవరంలోని ఏపీటోరియా ఫార్మా పరిశ్రమలో అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక అధికారులు

రణస్థలం: పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని విశాఖపట్నం రీజనల్ ఫైర్ ఆఫీసర్ డి.నిరంజన్ రెడ్డి అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా రణస్థలంలోని మండలంలోని ఏపీటోరియా ఫార్మా పరిశ్రమలో కార్మికులకు గురువారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపకాధికారి జె.మోహన్‌రావు, రణస్థలం అగ్నిమాపకాధికారి పైల అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.



డెమో చూపిస్తున్న పరిశ్రమ సిబ్బంది

సాదు కుటుంబానికి పరామర్శ



నూకయ్యకు నివాళులర్పిస్తున్న మంత్రి ధర్మాన

గార: రామచంద్రాపురం మాజీ సర్పంచ్ సాదు నూకయ్య ఇటీవల మృతి చెందడంతో కుటుంబ సభ్యులను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు గురువారం పరామర్శించారు. శిమ్మపేట జంక్షన్‌లోని స్వగృహానికి వెళ్లి నూకయ్య చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, ఎంపీపీ గొండు రఘురామ్, సర్పంచ్ జి.వి.రమణమూర్తి, అంబటి చినబాబు, ఏఎంసీ చైర్మన్ మూకళ్ల తాతబాబు, పీస గోపి, ముంజేటి కృష్ణమూర్తి, అరవల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

రణస్థలం: ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ మొదలైందని ఎచ్చెర్ల ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.వి.లక్ష్మణమూర్తి తెలిపారు. ఈ మేరకు రణస్థలం తహసీల్దార్ కార్యాలయంలో ఎచ్చెర్ల నియోజకవర్గ నామినేషన్లను స్వీకరించారు. తొలి రోజు లావేరు మండలం తామాడకు చెందిన నడుపూరి ఈశ్వరరావు, రణస్థలం మండలం పాతర్లపల్లికి చెందిన నేతల ఈశ్వరరావులు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారు. కార్యక్రమంలో ఏఆర్వో ఎల్.రామారావు తదితరులు పాల్గొన్నారు.

కార్యాలయాల్లో నోటిఫికేషన్ పత్రాలు



తహసీల్దార్ కార్యాలయం వద్ద నోటిఫికేషన్ పత్రాలు అతికిస్తున్న ఉమామహేశ్వరరావు

జి.సిగడాం: మండలంలోని 63 పోలింగ్ కేంద్రాలు, గ్రామ సచివాలయాలు, తపాలా కార్యాలయాల వద్ద గురువారం ఎన్నికల నోటిఫికేషన్‌ను ఆయా బూత్ లెవల్ అధికారులు విడుదల చేశారు. మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్.ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల వద్ద పత్రాలను అతికించారు. పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ మధుసూదనరావు, బూత్ లెవల్ అధికారి రామచంద్రరావు, భూపతి నర్సింగరావు సమక్షంలో నోటీస్ బోర్డులో పొందుపరిచారు.

సీతారాములకు పుష్పాభిషేకం



శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని నక్కవీధి రామమందిరం వద్ద జరుగుతున్న శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా గురువారం సీతారాములకు పుష్పాభిషేకం నిర్వహించారు. అర్చకులు మహేష్ ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.